నవతెలంగాణ
సమగ్ర తెలంగాణ దినపత్రిక
1
మహబూబ్‌నగర్
బుధవారం | ఏప్రిల్ 10, 2024 | www.navatelangana.com

ఘనంగా పంచాంగ శ్రవణం



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో ఉగాది పర్వదినం పురస్కరించుకొని మంగళవారం బాలా నగర్ గ్రామం లో నీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రభాకర్ శర్మ గారి పంచా ంగ శ్రవణం నిర్వహించారు. బాలానగర్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి విజయలక్ష్మి తిరుపతి , కెఎస్ ఆర్ వెంకట్ రెడ్డి ,వేంకటేశ్వర రెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ గిరిధర్ రావు ,గ్రామ పెద్దలు గుడిసెల యాదయ్య ,విష్ణుమూర్తి ఆచరి ,ప్రభులింగం ,భిక్షపతి ,మాజీ ఎంపీపీ యాదగిరి గౌడ్ ,పుట్టలు జంగయ్య , గాండ్ల ప్రభాకర్ ,చక్రం చారీ ,కటికే నరసింహ ,రాజు రావు, గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు. ఈ సంవత్సరం పంటల పైన రైతులకు సూచనలను సలహాలు ఇచ్చారు.

ఉగాది కవిసమ్మేళనంలో పాల్గొన్న జిల్లా కవులు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శ్రీ క్రోధినామ ఉగాది పండుగను పురస్కరించుకుని నిర్వహించిన కవిసమ్మేళనంలో పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ కవులు కోట్ల వేంకటేశ్వరరెడ్డి, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు. హైదరాబాదులోని రవీంద్రభారతిలో మంగళవారం జరిగిన ఉగాది కవిసమ్మేళనంలో కోట్ల వేంకటేశ్వరరెడ్డి " ఉగాది ఒక భావగీతం"-అనే కవితను,డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ "నాందీ వాచకం"అనే కవితను చదివారు. అనంతరం భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ కవు లను శాలువా,నగదుతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు డా.ఎన్.గోపి, గోరటి ఎంకన్న, సభాధ్యక్షులు డా.అమ్మంగి వేణుగోపాల్, యాకూబ్, కవులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తాం.

- గ్రామాలల్లో తాగునీటి సమస్య తీరుస్తాం
- మిగిలిపోయిన రోడ్లన్నీ పూర్తి చేస్తాం
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి



నవతెలంగాణ- బాలానగర్

పదేళ కాలంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాజాపూర్ మండల పరిధిలోని షాగార్డెన్ లో ఏర్పాటు చేసిన ఉమ్మడి బాలానగర్ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజుకు 400 రూపాయలు ఇస్తామని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని వంశీధర్ రెడ్డి అన్నారు.గ్రామాలల్లో మిగిలిపోయిన బీటీ రోడ్లన్నీ తండల వరకు ఏర్పాటు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. వచ్చే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి చేతి గుర్తు ఓటు వస్తే ఈ సమస్యలాన్ని పరిష్కరించే బాధ్యత మాది అని అన్నారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు అభివృద్ధి చేసే బాధ్యత మాదే నాని ఆయన ధమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఓటర్ మహాశయులారా కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకోమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి తీసుకు వెళ్లే బాధ్యత కార్యకర్తల దేనాన్ని ఆయన అన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ఎస్ యూఐ కీలకపాత్ర

- జిల్లా ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు మహ్మద్ అవేజ్
- ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో ఎన్ఎస్ యూఐ కీలకపాత్ర పోషించాలని జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అవేజ్ అహ్మద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎన్ఎస్ యూఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అవేజ్ అహ్మద్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1971లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నేతృత్వంలో ఎన్ఎస్ యూఐ ఏర్పడిందని అన్నారు. అప్పటి నుంచి విద్యార్థుల హక్కుల సాధన కోసం ఎన్ఎస్ యూఐ నిరంతరం పోరాడుతుందన్నారు. ఎన్ఎస్ యూఐ సిద్ధాంతాలు నచ్చి విద్యార్థులు , యువత తమ సంస్థలో చేరుతుండడం సంతోషంగా ఉందన్నారు. ఎన్ఎస్ యూఐ నుంచే చాలా మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో జాతీయస్థాయికి ఎదగారని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ యూఐ అసెంబ్లీ అధ్యక్షులు మణి రత్నం, పట్టణ అధ్యక్షులు నరేష్ యాదవ్, జిల్లా నాయకులు శివ, సమీర్, మహ్మద్ ముజీబ్, హరీష్, షెహెబాజ్, సందీప్, రోహిత్, శివ, కేశవులు, నవీన్, ప్రవీణ్ , అవినాష్ , మహేష్, శశాంక్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పండగ పూట కార్మికులు పస్తులా?

- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్

యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి. పి.సురేష్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పండగ పూట కార్మికులు పస్తులా? అని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి. పి.సురేష్ అన్నారు. మంగళవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, ప్రభుత్వ మెడికల్ కళాశాల పారిశుధ్య, పేషెంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్వైజర్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఉదయం ఏడు నుండే ఆస్పత్రి ప్రాంగణంలోని సాయి సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఆగ్రహించిన ఆసుపత్రి కార్మికులు సాయి సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ కార్యాలయ గేటుకు తాళం వేసి,వంట వార్పు చేపట్టారు. ఆందోళన తెలుసుకున్న జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జీవన్ హుటాహుటిన కార్మికుల ఆందోళన దగ్గరికి చేరుకొని ఏజెన్సీ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసి చర్యలకు ఆదేశించి. కార్మికులకు నచ్చజెప్పి ఆందోళన విరమింప జేసి,కార్మికులకు అండగా పండుగా ఖర్చుల నిమిత్తం ఏజెన్సీ వారితో కొంత డబ్బును అడ్వాన్స్ గా ఇప్పించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:- మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కార్మికులకు సకాలంలో వేతనాలు అందించకుండా సంబంధిత ఏజెన్సీ వారు తీవ్రమైన అలసత్వం, నిర్లక్ష్యం తో వ్యవహరిస్తూ కార్మికును ఇబ్బందులు గురి చేస్తు న్నారని అన్నారు. ఈ నెలలో పండుగలు ఉన్నాయని వేతనాలు సకాలంలో అందించాలని ఏజెన్సీ వారికి ముందు నుండి చెబుతున్న చూస్తాం వేస్తా మంటూ దాట వేశారని ఆవేదన వ్యక్తం చేశారు.పండుగల నేపథ్యంలో కార్మికుల ఇబ్బందులు పడకూడదని రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న నాలుగు నెలల బకాయిలను కూడ విడుదల చేసిన కార్మికులకు పండుగలకు వేతనాలు అందకపోవడం విచారకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ ఆస్పత్రి ఆర్ఎంఓ గణేష్,ఆసుపత్రి డెవలప్ మెంట్ కమిటీ సభ్యులు రాఘవేందర్, ఆస్పత్రి బ్రాంచ్ ఏఐటీయూసీ యూనియన్ నేతలు కార్మికులు బి.చెన్నయ్య,జే. నర సింహ,వై.రంగన్న,బాలకోటి,ఎస్. దేవానంద్, బాలరాజ్, ఏ.యాదయ్య నైసన్, లోకేష్,శంకర్,శ్రీనివాస్ రెడ్డి,జగ్గ నాయక్,రాములు, భీమయ్య, శ్రీను,నరేష్,దేవి, వరలక్ష్మి,ఇందిరా, పద్మ, జ్యోతి, అరుణ,చిట్టెమ్మ,నాగమణి, మంగమ్మ,కవిత,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు





- పండుగా పూట సామాన్యులకు షాపు
- కేజీ రూ.300లకు చేరిన చికెన్
- తగ్గిన ఉత్పత్తి పెరిగిన కోళ్ల మరణాలు
- వరస పెండ్లిలు పండుగలు మరో కారణం



ఒకపక్క మండుతున్న ఎండలకు వారాలలో కోళ్లు చనిపోతున్నాయి. మరోవైపు వరుస పండుగలు పెళ్లిళ్ల కారణంగా చికెన్ ను అధికంగా కొనుగోలు చేస్తారు. ముఖ్యంగా వేసవిలో చికెన్ ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. కారణాలు ఏదైనా చికెన్ ధరలు రూ. 300లకు పెరిగింది. మరో వారం రోజుల్లో కేజీ 400 కు పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారస్తులు అంటున్నారు. పెరిగిన చికెన్ ధరల వల్ల బడా కంపెనీలకే ప్రయోజనకరమని రైతులకు చిరు వ్యాపారులకు ఏమాత్రం ప్రయోజనం ఉండద ని వాపోతున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్ నగర్ ఒంటి జిల్లాలో ఆహారంగా చికెన్ ను ఎక్కువగా తీసుకుంటారు. కూలీలు నిర్మాణ రగ కార్మికులు మధ్య తరగతికి చెందిన కుటుంబాలు చికెన్ ను అధికంగా తింటుంటారు. ఉమ్మడి జిల్లాలో ప్రజల ఆహారానికి సరిపోయిన ఉత్పత్తి ఉంటుంది. అయితే జిల్లాలో ఉన్న కోళ్ల ఫారాలన్నీ బడా పారిశ్రామికవేత్తల చేతుల్లోకి వెళ్లిపోయాయి. చికెన్ ధరలు పెరిగినా చిన్న చిన్న రైతులకు ఏమాత్రం ప్రయోజనం ఉండదు. గ్రామాలు జిల్లాల పరిధిలో ఉండే కోళ్ల ఫారాలను బడా పారిశ్రామికవేత్తలు లీజుకు తీసుకుంటారు. కోడి పిల్లలు మొదలుకొని దాన మందులు సైతం పారిశ్రామికవేత్తలు పారాలకు సరఫరా చేస్తారు. కోళ్లను పెంచి పెద్ద చేసి పారిశ్రామిక వేత్తలకు అందజేస్తే రైతుకు వచ్చేది కిలోకు నాలుగు రూపాయలు మాత్రమే.మోతాదుకు మించి ఆహారం కోళ్లకు ఇస్తే రైతుల డబ్బులల్లో కోతపడుతుంది. చికెన్ ధరలు పెరిగితే రైతులకు ఆదాయం పెరగదు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 250కి పైగా బాయిలర్ కోళ్ల ఫారాలు ఉన్నాయి. ఇందులో కోటిన్నరకు పైగా కులను సంవత్సరంలో మూడు పర్యాయాలు పెంచుతుంటారు. ప్రతి సంవత్సరం వేసవిలో కోటి లోపే కోళ్లను పెంచుతారు. వేసవిలో కోళ్లు చనిపోతాయనే ఉద్దేశంతో 20% కొల్ల ను పెంచడం తగ్గిస్తారు. ముఖ్యంగా వేసవిలో రంజాన్, ఉగాది వంటి పంటలు వస్తాయి. రంజాన్ పండుగలో హలీం కోసం చికెన్ వాడతారు. దీంతో వాడకం పెరగడం ఉత్పత్తి తగ్గడం వల్ల చికెన్ ధరలు పెరిగాయి.

మూడింతలు పెరుగుతాయి.



రైతులకు పెరిగేది ఏమీ లేదు

30 రోజులు కష్టపడి కోడి పిల్లలను పెంచి పెద్ద చేసి కార్పోరేట్ శక్తులకు రైతులు అప్పగిస్తుంటారు. ఇందులో రైతులకు వచ్చేది శూన్యం. బయటి మార్కెట్లో ధరలు పెరిగిన రైతులకు ఏమాత్రం లాభం ఇవ్వరు. ఒకవేళ కోళకు వేసే దాన మోతాదు పెంచితే రైతులకు ఇచ్చే డబ్బుల్లో కోతలు పెడ తారు. ఏ విధంగా చూసినా రైతులే నష్టపోయే అవకాశాలు ఉన్నాయి. పారిశ్రామికవేత్తలు కొల్లపారాలపై ఉండే పెత్తందారితనాన్ని తొలగించడానికి రైతులకు ప్రభుత్వం సహకరించాలని కుల్లపోరల యజమానులు కోరుతున్నారు.

మార్కెట్ వ్యవస్థ రైతులకు కల్పించాలి



లక్షలు ఖర్చుపెట్టి మేము కోళ్ల ఫారాలు నిర్మిస్తే కార్పొరేట్ శక్తులు కోళ్ల ఫారాలను లీజుకు తీసుకున్నారు. బయట మార్కెట్లో ధర పెరిగితే లాభం వారికే చెబుతుంది. కార్పొరేట్ వ్యవస్థను తొలగించి రైతులకే నేరుగా మార్కెట్ వ్యవస్థను కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

చంద్రశేఖర్ రెడ్డి రైతు నడిగడ్డ తెలకపల్లి మండలం

ధర్మాన్ని రక్షిస్తే ఆ ధర్మమే రక్షిస్తుంది

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ధర్మాన్ని రక్షిస్తే ఆ ధర్మమే మనలను కాపాడుతుంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగ శ్రవణాన్ని సంతోష్ కుమార్ ఆచార్య చేత నిర్వహించారు. అంతకు ముందు శిల్పారామంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి, డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మొట్టమొదటి సారిగా మహబూబ్ నగర్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తన సొంత ఖర్చులతో ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. ఇక నుంచి పేద గొప్ప తేడా లేకుండా కుల, బంధాలు అనే తేడా లేకుండా ఐక్యతా భావం తేవడానికి ఈ ఉగాది నాంధి కావాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఎన్నికల నిబంధనలు ఉండడం వల్ల అధికారికంగా ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించ లేక పోతున్నామని ఇక నుంచి ప్రతి సంవత్సరం అధిక ారికంగా ఉగాది పంచాంగ శ్రవణం కొనసాగించాలని ఆయన సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మహబూబ్ నగర్ పట్టణంలో వివిధ రంగాల్లో సేవలు అందించిన 12 మందిని గుర్తించి వారిని ఘనంగా సన్మానించి గౌరవించుకోవాలని, అలాంటి వారిని చూసి కొందరైనా ప్రేరణ పొందే అవకాశం ఉంటుంది అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఏమైనా సూచనలు సలహాలు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ గారికి ఇస్తే వాటిని స్వీకరించి తదనుగుణంగా ఎంపిక చేయడం జరుగుతుంది అని ఆయన స్పష్టం చేశారు. అనంతరం జరిగిన పంచాంగ శ్రవణాన్ని సంతోష్ కుమార్ ఆచార్య వివరిస్తూ ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కురుస్తాయని, రైతులకు శు భాలను నొసగే సంవత్సరం శ్రీ క్రోధి నామ సంవత్సరం అని, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది అని, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు ఉంటాయని , పశు సంపద పెరుగుతుంది అని, ఆరోగ్యం, సంతోషం శ్రీ క్రోధి నామ సంవత్సరం ఇస్తుంది అని తెలిపారు. పంచాంగ శ్రవణం వినడం వల్ల శుభాలను, సద్గుణాలను అనుగ్రహం దొరుకుతుంది అని, శత్రువు నాశనం, దుస్వప్న ధ్వంసం ఫలితాలు లభిస్తాయి అని ఆయన తెలిపారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే గారికి ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గారికి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్‌కి వేద ఆశీర్వాదము అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ ఎం పి అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి, మాజీ మంత్రి పి.చంద్రశేఖర్ , టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్,సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, రాధా అమర్ , రాజేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, పెద్ద విజయ్ కుమార్, విశ్వహిందూ పరిషత్ నాయకులు మద్ది యాదిరెడ్డి, జగపతి రావు, నాయకులు ఎస్ పి వెంకటేష్, కౌన్సిలర్లు తిరుమల వెంకటేశ్, లక్ష్మణ్ నాయక్, జాజి మొగ్గ నర్సింహులు, మోతిలాల్, నీరజ, ప్రశాంత్,గంజి వెంకట్రాములు, గోవింద్, ఖాజా పాషా, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : క్రోధనామ సంవత్సరంలో మహబూబ్ నగర్ పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందని స్థానిక శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉగాది పండుగను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శిల్పారా మంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు ఏడాది జరిగి అనేక అంశాలను పట్టణ ప్రముఖులకు చదివి వినిపిం చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దలందరి సహకారంతోనే పట్టణ అభివృద్ధి సాధిస్తామని తెలిపారు.పట్టణ ప్రజలందరి ఆయు: ఆరోగ్యాలు చల్లగా ఉండాలని ఆయన కోరారు. పట్టణంలో అందరం కలిసి మెలిసి జీవించడానికి అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం తరపున అందుబాటులోకి తెస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఆనంద్ కుమార్ గౌడ్ , ఎంపి అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి ,పట్టణ పెద్దలు, నాయకులు పెద్దయెత్తున పాల్గొన్నారు

అందరి జీవితాలలో ఉగాది ఉషస్సులు నింపాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అందరి జీవితాలలో ఈ ఉగాది ఉషస్సులు నింపాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా హమాలీ సంఘం ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ నాగరాజు సహకారం తో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు హామాలి సంఘం సభ్యులను మాజీ కౌన్సిలర్ నాగరాజు ను ఆయన అభినందించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ రోజు అందరికీ ఉగాది పచ్చడి ని ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్ ఎస్ పి వెంకటేష్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, పెద్ద విజయ్ కుమార్, గోనెల శ్రీనివాస్, నాగరాజు, మాజీ కౌన్సిలర్ యాదయ్య ఆంజనేయులు, జగదీష్, గోవర్ధన్, అంజి, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజులను నియంత్రించాలంటూ పోస్టర్ విడుదల

- తెలంగాణ సమాచార హక్కుల వేదిక

రాష్ట్ర అధ్యక్షులు దిడ్డి కాడి గోపాల్

నవతెలంగాణ మహమ్మదాబాద్

ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు నియంత్రించాలంటూ తెలంగాణ సమాచార హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు దిడ్డి కాడి గోపాల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అధిక ఫీజుల పై విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్య పరిచేందుకు పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.జిల్లాలోని అనేక పాఠశాలలు ఉన్నాయని వాటిలో తగిన సౌకర్యాలు లేకుండానే నిర్వహించడమే కాకుండా విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల నుండి అడ్మిన్ ఫీజులతో పాటు 50శాతం ఫీజులు ముందుగానే వసూలు చేసి పేదల నడ్డి విరుస్తున్నారు.ఇట్టి విషయము రాష్ట్ర జిల్లా విద్యాధికారుల దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోవడంలేదని అన్నారు.పాఠశాలలు ప్రారంభం కాకముందే విద్యార్థుల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. తల్లిదండ్రులు చైతన్య వంతులై ప్రైవేట్ పాఠశాలలను ప్రశ్నించాలని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల మేరికే ఫీజులు తీసుకోవాలని నిబంధన ప్రకారం పాఠశాలలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి పేద విద్యార్థులు అధిక ఫీజుల బారిన పడకుండా మా వంతు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తి గోపాల్, గూళ్ళ రవికుమార్, దస్తయ్య, నరేందర్, అనుదీప్తదితరులు పాల్గొన్నారు.



రైతుకు నీటీ కష్టం

- నీటిమట్టం తగ్గిపోవడంతో..రైతుకు ఎంత కష్టం వచ్చానో.
- ట్యాంకర్ ద్వారా రైతు వరి చేను తడుపుతున్న వైనం



నవ తెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలంలో 2023 .24 సంవత్సరములో వర్షాలు తక్కువగా కొరియర్ తో నీటిమట్టం పడిపోవడంతో రైతులు డిసెంబర్ నెలలో బోరుబావుల కింద ఆధారపడి వరి నారులను వేసుకున్నారు వరి చేను చేతికొచ్చే సమయంలో భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో రైతులు తిండిగింజలు అన్ కాపాడుకోవడానికి ట్యాంకర్ల ద్వారా వీటిని వరిచేనుకు తడుపుతున్నారు. ఒక ట్యాంకర్ ధర 700 రూపాయలకు ఖరీదు చేసి వరి చేను కాపాడుకునేందుకు రైతులు ప్రయత్నిస్తు న్నప్పటికీ మార్చి ఒకటవ తేదీ నుండి భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో నీటిమట్టం తగ్గిపోవడంతో బోరు బావులు ఆగిపోయాయి. దీంతో గత్యంతరం లేక రైతన్నలు ఆందోళన చెందుతున్నారు మహబూబ్నగర్ జిల్లా లోని అన్ని మండలాలలో ఇదే పరిస్థితి నెలకొన్నది ప్రస్తుతం బాలానగర్ ఉమ్మడి మండలంలో బోరుబావుల కింద సాగుచేసిన వరి మొక్కజొన్న తదితర కూరగాయల పంటలు ఎండి వారు పోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో రైతులు నేరుగా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించినప్పటికీ మాకు సర్వే చేయాలని ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని మండల వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.



ఎండిపోయిన పంటలను పరిశీలిస్తాం

రైతులు ఈ సంవత్సరం బోరుబావుల కింద వెరిఫైయర్లు మొక్కజొన్న తదితరుల పంటలు సాగు చేశారు. ఒకేసారి నీటిమట్టం తగ్గిపోవడంతో మండలంలోని బోరుబావులకి సాగుచేసిన వరి చేనులు ఎండిపోతున్నాయని ఇప్పటికే ఫోటోల ద్వారా సమాచారం అందిస్తున్నారు. మాకు ప్రభుత్వము నుండి ఇంకా ఎలాంటి సమాచారం రాలేదని సమాచారం రాగానే ఎండిపోయిన పంటలను పరిశీలిస్తాం.

ప్రశాంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి

2

నవతెలంగాణ

వనపర్తి

బుధవారం | ఏప్రిల్ 10, 2024 | www.navatelangana.com

దేవాలయంలో జీఎంఆర్ పూజలు

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల పరిధిలోని కొన్నూర్ తాండలోని ఆంజనేయ స్వామి ఆలయంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు.ఉగాది పండుగ సందర్భంగా గ్రామస్తుల పిలుపుమేరకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన వేదపండితులు గోపిస్వామి అధ్వర్యంలో పూజలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు చుక్క మహేష్,ఆయా గ్రామాల నాయకులు, యువకులు, పాల్గొన్నారు.



ప్రజలకు ఎస్పీ ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



శ్రీక్రోధినామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో కొత్త సంవత్సరంలోకి ప్రజలు అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలకు ఎస్పీ రక్షితకే మూర్తి ఉగాది రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ కృత సంవత్సరంలో ప్రజలకు శుభము కలగాలని ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ఆమె ఆకాంక్షించారు నూతన సంవత్సరములు వనపర్తి జిల్లా అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలుస్తుందని ఆమె ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.మన సం స్కృతి సాంప్రదాయాలు చాటి చెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే గొప్ప పండుగ రంజాన్ అని ఈ పండుగను ముస్లిం సోదరులు ఆనందంతో సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆమె కోరారు

నీటి ట్యాంక్ ప్రారంభం



ఆత్మకూరు :ఆత్మకూరు పట్టణ సమీపంలో గల ఈద్గా దగ్గర మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నీటి ట్యాంకు ను ప్రారంభించారు .ఇదివరకు ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యువజన సంఘం అధ్యక్షులు ఎండి రఫీక్ ఈద్గా దగ్గర ట్యాంకు అవసరం ఆవశ్యకతను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా వెంబడే స్పందించిన ఎమ్మెల్యే ,నీటి ట్యాంకును మంజూరు చేయడం జరిగిందని ఎండి రఫీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. నిర్మాణాన్ని ఎంపీ రఫిక్ చేపట్టి సోమవారం పూర్తి కావడంతో ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రహమతుల్లా, ప్రస్తుత అధ్యక్షులు ఆర్ పరమేష్, నియోజకవర్గం యువజన సంఘం అధ్యక్షులు తులసిరాజు ,మైనార్టీ నాయకులు ఎండి ఖలీల్, (మసీద్ ద ఏ సైదియా అధ్యక్షులు) ఎండి మస్తాన్, ఏండి ఇమ్రాన్, ఎండి కాజా, ఏండి అన్వర్, ఆప్రాన్, జహంగీర్ , యూనుస్ ,ముక్తదీర్ ,కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పంచాంగాన్ని మాజీమంత్రి ఆవిష్కరణ



వనపర్తి రూరల్: ఓరుగంటి మనోహర్ శర్మ రచించిన ఉగాది పంచాంగాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఓరుగంటి మనోహర్ శర్మ ,నాగరాజు శర్మ సిద్ధాంతి, ఆనంద్ శర్మ నితీష్ శర్మ నిరంజన్ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని రైతులు పాడి పంటలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రజల యొక్క స్థితిగతులను వివరిస్తూ పంచాంగాన్ని రాసినటువంటి మనోహర్ శర్మ ను మాజీ మంత్రి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం అరుణ్ యాదవ్ ,మాజీ సర్పంచ్ గౌడ్ నాయక్ ,తోట శ్రీను ,తదితరులు పాల్గొన్నారు

క్రీడలతోనే మానసిక ఉల్లాసం



వీపనగండ్ల : క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కల్వరాల్ల నరసింహ అన్నారు. మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా లోకల్ క్రికెట్ పోటీలను యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కల్వరాల నరసింహ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, శరీర దారుఢ్యాన్ని పెంచుతాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో యువకులు చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రీడల వైపు మళ్లించేందుకే ఈ క్రీడా పోటీలు దోహదపడతాయన్నారు. క్రీడలలో గెలుపోటములు స్ఫూర్తిగా తీసుకొని క్రీడలు ఆడాలని యువతకు సూచించారు. యువకులు క్రీడ లతోపాటు, చదువులో రాణించాలని కోరారు. పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు షీల్డ్, బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

డ్రైనేజీ లేక రోడ్డుపై మురుగునీరు



నవ తెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐదవ వార్డు ఇందిరా కాలనీ నందు ఎరుకలి కొండన్న మాల కురుమూర్తి గొల్ల రాములు ఇంటి ముందర డ్రైనేజీ వ్యస్థ లేక మురుగునీరు రోడ్డుపై పారుతుంది. గుంతలలో మురికినీరు నిలిచి అక్కడ నుంచి దుర్గంధ వాసన వాహనదారులకు పాదాచారులకు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది ఇలా ఉండడం వలన అవసరాల నిమిత్తం బయటకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు మేల్కొని అక్కడ డ్రైనేజీ సీసీ రోడ్డు వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పిన్నంచర్ల లో ఎద్దుల గిరక పోటీలు

నవతెలంగాణ - ఆత్మకూర్

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచెర్ల గ్రామంలో ఉగాది పండుగ పురస్కరించుకొని మంగళవారం రోజు గ్రామ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎద్దుల గిరిక పోటీల నిర్వహించారు. ఈ పోటీలో మొదటి బోయ గోవిందు బహుమతి కైవసం చేసుకోగా రెండో బహుమతిని బోయ వెంకటేష్ మూడవ బహుమతి గొల్ల సత్తన్న దక్కించుకున్నారు. బహుమతుల ప్రధానం ఒకటి బహుమతి ఐదు తులాల వెండి ఎం విజయలక్ష్మి మచ్చేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ రెండో బహుమతి మూడు తులాల వెండి మల్లేష్ గౌడ్ , మూడో బహుమతి రెండు తులాల వెండి బోయ కాజన్న ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ బోయ మాసన్న , సుధాకర్ రెడ్డి గొల్ల కథలన్నా ,హుజూర్ వెంకటన్న , కురువ విష్ణు, హరీష్ గౌడ్ ,మున్నూరు కొండారెడ్డి ,కుమ్మరి వెంకట్ బోయ బలరాం గుర్రాల బలరాం గొల్ల శివన్న ,గొల్ల కురుమన్న పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రోత్సాహ మేదీ ?



నవతెలంగాణ - వీపనగండ్ల

దివ్యాంగులకు ప్రోత్సాహం కరువైంది. సమాజంలో సరైన గుర్తింపు దక్కడం లేదు. తమ హక్కుల కోసం పోరాటం చేసేందుకు ఒకచోట సమావేశాలు నిర్వహించుకోవాలన్న అందుకు తగిన వేదిక కరువైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ హయాంలో సంవత్సరాల కిందట దివ్యాంగుల కోసం మండల స్థాయిలో ప్రత్యేక బడ్జెట్ ఉండేది. డ్వాక్రా సంఘాల మాదిరిగానే దివ్యాంగులకు కమిటీలు ఉండేవి. మహిళా సమైక్య పర్యవేక్షణలోనే దివ్యాంగుల సమావేశాలు, ఏర్పాటైన కమిటీలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందించే వారు. రుణాల ద్వారా దివ్యాంగులు చిరు వ్యాపారాలు చేసుకొని జీవనోపాధి పొందుతూ నెల నెల అప్పు వాయిదాలు చెల్లించేవారు. గ్రామస్థాయి, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించడంతో వారి బాధలు, ఇబ్బందులను అధికారులకు తెలియజేసుకునేవారు. బ్యాంకు లింకేజీ రుణాలతో పాటు ఉపాధి పనుల్లో కూడా దివ్యాంగులకు వెసులుబాటు ఉంటుంది .ఉపాధి పనుల్లో తేలికపాటి పనులు కల్పించడం, ప్రయాణ సౌకర్యాలు బిల్లులు కూడా సకాలంలో వచ్చే విధంగా అవకాశం ఉంటుంది. అయితే గత కొన్నేళ్లుగా సౌకర్యాలు గాని , ప్రోత్సాహం గానీ దివ్యాంగులకు దక్కడం లేదు. వీపనగండ్ల మండలంలో 459 దివ్యాంగుల పెన్షన్ దారులు ఉన్నారు.60 మంది పెన్షన్ కోసం చేసుకోవడం జరిగింది కానీ వారికి నేటికీ పింఛన్ మంజూరు కాలేదు. కొన్ని సంవత్సరాల కిందట మండల కేంద్రంలో దివ్యాంగుల భవనం కోసం ఐదు లక్షలు నిధులు మంజూరు చేసి భవన నిర్మాణ పనులు చేపట్టగా గదుల నిర్మాణం పూర్తి చేసి, నిధులు సరిపోక అసంపూర్తిగా మధ్యలో వదిలేయడం జరిగింది. భవనానికి ప్రహరి గోడ, మరుగుదొడ్లు, మూత్రశా లు, ఇతర ఫర్నిచర్స్, వసతులు కల్పించాల్సి ఉంది మానసిక వికలాంగుల కేంద్రం ఎన్ హెచ్ సి ఏర్పాటుచేసి మానసిక వికలాంగులకు, దివ్యాంగులకు ప్రోత్సాహంగా అందించాల్సి ఉంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో దివ్యాంగులకు శ్రమశక్తి సంఘాల ద్వారా సకలాంగులతో సమానంగా, దివ్యాంగుల కూడా చేతనైన పని చేసే విధంగా పనులు కల్పించేవారు. పనులు చేసే చోట ఉపాధి కూలీల పిల్లలు వస్తే వారిని ఆలనా పాలన చూస్తే దివ్యాంగులకు కూలి డబ్బులు ఇచ్చేవారు. కానీ ఎక్కడ అమలు చేయడం లేదు.సిఐఎఫ్ ద్వారా జీవనోపాధి కొరకు రుణాలు ఇచ్చేవారు. కానీ రుణాలు ప్రస్తుతం ఇవ్వడం లేదు. ఇంద్ర కాంతి ఐకేపి పథకం ద్వారా గతంలో సే ర్ప్ నుంచి,జిల్లా స్థాయికి,మండల స్థాయికి నిధులు వచ్చేవి. నేడు ఆ నిధులు కూడా రావడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం డిసెంబర్ 3న ఘనంగా పండగ వాతావరణంలో వేడుకలను ప్రజా ప్రతినిధుల అధికారులు నిర్వహించేవారు. గత పది సంవత్సరాల నుంచి వేడుకలను తూతూ మంత్రంగా నిర్వహించడం జరుగుతుందని, దివ్యాంగుల సంఘం నాయకులు పేర్కొంటున్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం కొంత బడ్జెట్ కేటాయించి వేడుకలు నిర్వహించుకునేవారు.కానీ నేడు బడ్జెట్ కేటాయించడం బందు చేయడం జరిగింది.అదేవిధంగా దివ్యాంగుల కార్పోరేషన్లు రద్దు చేసింది.దీంతో దివ్యాంగులకు , చేతి కర్రలు, వినికిడి వినికిడి యంత్రాలు, ట్రై సైకిల్స్, త్రీ వీలర్ స్కూటీస్ అందడం లేదు. ఈ విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ అమలు చేయడం లేదు. దీంతో దివ్యాంగులు సంక్షేమ పథకాలు అందక , జీవనో ఉపాధి కోసం రుణాలు అందక తీవ్ర తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యం చేయడం జరిగింది అని అని తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, మంజూరు చేయాలి.పెండింగ్లో ఉన్న కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపించేయాలి.ఈ ప్రభుత్వమైన తమ సమస్యలు పరిష్కరించాలని దివ్యాంగులు డిమాండ్ చేస్తున్నారు.



నిధులు మంజూరు చేయాలి

ప్రభుత్వం ఆర్థిక ప్రగతి కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం కొన్ని గ్రామాల్లో దివ్యాంగులు సంఘాలకు అరకురా రుణాలు చెల్లిస్తున్నారు కానీ. పూర్తిస్థాయిలో బ్యాంక్ అధికారులు జీవన ఉపాధి కోసం రుణాలు చెల్లించడం లేదు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి, ప్రోత్సాహం అందించాలి.

దివ్యాంగుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మోహన్

జీవనోపాధి కోసం రుణాలు ఇవ్వాలి



జీవనోపాధి కోసం అనేకసార్లు ఆన్లైన్లో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నాను. అధికారులు రుణం మంజూరు చేసి ఉపాధి కల్పించాలి. ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే త్రీ వీలర్ స్కూటీ కోసం దరఖాస్తు చేసుకున్న కానీ అధికారులు మంజూరు చేయలేదు

మేనకమ్మ గోవర్ధనగిరి గ్రామం



దివ్యాంగులకు ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలి

జిల్లాలో ఉన్న అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకు లింకేజీ సంబంధం లేకుండా 50,000, లక్ష రుణాలు ఇవ్వాలి. వివిధ శాఖల్లో ఔట్సోర్సింగ్ విభాగంలో దివ్యాంగులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి.

ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు ప్రభు స్వామి

బిజెపి మతోన్మాద ఫాసిస్ట్ విధానాలను వ్యతిరేకించాలి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

కేంద్ర ప్రభుత్వం బిజెపి మతోన్మాద ఫాసిస్ట్ వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈనెల 17న వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించడం జరుగుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గణేష్ లు తెలిపారు మంగళవారం నాడు సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను మంట కలుపుతూ మతతత్వ విద్వేషాలను రెచ్చగొడుతూ ఫాసిస్టు విధానాలను అమలు చేస్తూ రాజ్యాంగ విలువలకు మూల సూత్రాలకు తోట్లుపడుతుందని వారు ఆరోపించారు ఈ మతతత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 17న వామపక్ష పార్టీలైన సిపిఎం సిపిఐ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో ని యాదవ సంఘం హాల్ నందు ఉదయం 11 గంటలకు జిల్లా సదస్సు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ సదస్సుకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణ హాజరవుతున్నారని ఈ సదస్సుకు సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల సభ్యులు సానుభూతిపరులు వామపక్ష శ్రేయోభిలాషులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పుట్టాంజనేయులు సిపిఐ టౌన్ కార్యదర్శి రమేష్ సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

దళితులకు మోసం చేయడానికి మోడీ ఏబిసిడిల వర్గీకరణ

నవతెలంగాణ - వనపర్తి రూరల్



దళితులను మోసం చేయడానికి మోడీ ఏబీసీడీ ఇలా వర్గీకరణ అంశాన్ని ప్రతిపాదించారని దళిత సామాజిక వర్గ నాయకుడు గంధం పరంజ్యోతి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ రిజర్వేషన్లు తీయడానికి ప్రయత్నం చేస్తున్నాడని అసలు రిజర్వేషన్ లేనప్పుడు ఏబిసిడిలు సాధించి ఏం చేస్తారని ఏబిసిడి వర్గీకరణ చేస్తానని మందకృష్ణ మాదిగ సమక్షంలో హామీ ఇవ్వడం దళితులను మోసం చేయడానికి అని ఆయన అన్నారు మనకు అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్లు కావాలా అధికారం కోసం ఏబిసిడిలు చేస్తానన్న బిజెపి ప్రభుత్వం కావాలా ఆలోచించి ముందుకు అడుగు వేయాలని ఆయన అన్నారు ఇది షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన విషయమని బిజెపి ప్రభుత్వం గెలిస్తే షెడ్యూల్ కులాలే కాదు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్లు అన్ని పోతాయని ఆలోచించి ముందుకు అడుగు వేయాలని ఎన్నో కష్టాల్లోర్చి రిజర్వేషన్లు సాధించిన అంబేద్కర్ ఆశయాలను సాధిద్దామని మన రిజర్వేషన్లను కాపాడుకుందాం అని ఆయన అన్నారు ఆనాడు చేయలేని వర్గీకరణ ఇప్పుడు ఏ విధంగా చేస్తారు ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని ఇది కేవలం ఎన్నికల కుట్ర అని ఆయన అన్నారు ఇంత కాలం పాటు దళితులకు ద్రోహం చేస్తూ కాలయాపన చేస్తారు అంత ప్రతిఫలం కాలమే చూపుతుందని వీటన్నిటిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఇటువంటి హామీలను విని విని ప్రజలు విసుగ చెందారని బిజెపి ప్రభుత్వంపై నమ్మకం పోయిందని ఆయన అన్నారు

వేగవంతంగా నీరు అందించాలని వినతి

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని కత్తిపల్లి గ్రామం, పరిసర గ్రామాలలో త్రాగునీటి సమస్య ఉన్నది, ఐటి గ్రామానికి పరిసర గ్రామాలకు వచ్చే మిషన్ భగీరథ కోసం వచ్చే నీరు రామన్ పాడు రిజర్వాయర్ నుండి వస్తాయి, కానీ రామన్ పాడుకు వచ్చే నీరు జూరాల ప్రాజెక్టు నుండి నీరు వేగంగా చేరడం లేదని ,అందుకు తగు చర్యలు తీసుకోవాలని గ్రామ పరిసర గ్రామస్తులు మంగళవారం సాయంత్రం ఆత్మకూరు పట్టణంలో ఈద్గా దర్గా దగ్గరకు వచ్చిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మా గ్రామాలలో తూంపల్లి పరిసర గ్రామాలలో మిషన్ భగీరథ నీరు రావడంలేదని, అందుకు రామన్ పాడు నుంచి కూడా నీరు చేరడం లేదని ప్రధానంగా జూరాల ప్రాజెక్టు నుండి రామనుపాడు వచ్చేందుకు కాలువలు రెండు ఉన్నాయని ,వాటిలో సీసీ గల కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని, కానీ ప్రస్తుతం ఇతర కాలువ ద్వారా నీరు వదులుతున్నారు, దానివలన త్వరగా రామున్ పాడుకు నీరు చేరకపోవడం తో కతేపల్లి, పరిసర గ్రామస్తులకు నీరు చేరడం లేదని వారు తెలిపారు. కావున ఇట్టి విషయంపై శ్రద్ధ తీసుకొని సిసి చేసిన కాలువలో నీరు విడుదల చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కతేపల్లి పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది ఉత్సవాలు



ఆత్మకూరు: ఆత్మకూరు, అమరచింత పట్టణ మరియు వివిధ గ్రామాలలో ఉగాది పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ప్రజలు వారి ఇళ్లలో తీపి వంటలు చేసుకోవడం జరిగింది.ఆత్మకూరు పట్టణంలో మంగళవారం సాయంత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు వేద పండితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం పటించడం జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు గుండాచార్యులు పంచాంగ పట నాన్ని వినిపించారు ఈ సంవత్సరంలో క్రోధీ నామ సంవత్సరం మనుషులలో కోపతాపాలతో ఉంటుందని పేర్కొన్నారు. కుటుంబాలలో మనుషుల మధ్య కోపతాపాలు పెరుగుతాయని, రాజకీయ నాయకులలో కూడా శాంతి కొరవబడి కోపతాపాలు పెరుగుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు వివిధ వర్షాలు బీభత్సాలు వలన రైతులకు నష్టము కలిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దేశ సరిహద్దులలో యుద్ధ వాతావరణం ఉంటుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు ,తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి : జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో పెద్దమ్మ గుడి కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిత్ర మండలి తరపున ఆయన స్నేహితులు శ్రేయోభిలాషులు క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వారు ఆ గుడికి మైక్ సెట్ అందజేశారు



మదనాపురం :మదనాపురం మండల కేంద్రంతో దుప్పల్లి,అజ్జకోలు,కొన్నూర్, తిర్మలాయపల్లె,రామన్ పాడ్, దంతనూర్,గోపన్ పేట తదితర గ్రామాలలో మంగళవారం నాడు ఉగాది పండుగ వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఇండ్లలో ఉగాది పచ్చడి చేశారు.వాహనాలను ముస్తాబు చేస్తూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇండ్లలో పండుగను ఉద్దేశించి పలు రకాల పిండి వంటలు చేసి ఉత్సాహ బరితంగా ఉగాదిని జరుపుకున్నారు.అదేవిదంగా క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.పలు దేవాలయాల్లో తెలుగు నామ సంవత్సర పటనాన్ని స్వీకరించి ప్రత్యేక పూజలతో మొక్కులు తీర్చుకున్నారు.

పెంట్లవెల్లి అభివృద్ధికి పాటుపడతా : మంత్రి

నవతెలంగాణ- పెంట్లవెల్లి

పెంట్లవెల్లి అభివృద్ధికి పాటుపడతానని సాంస్కృతిక పర్యటగా శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. పెంట్లవెల్లి మండల కేంద్రంలో మంగళవారం జూపల్లి కృష్ణారావు రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. .ఈ కార్యక్రమం అనంతరం ఆయన పెంట్లవెల్లి కాంగ్రెస్ నాయకులు శివ కుమార్ మరియు సోనీ దంపతుల పుత్రిక సహస్ర యొక్క జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంట్లవెల్లి మండలం అభివృద్ధికి తాను పాటుపడతానని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు ప్రజలకు తాను అండగా ఉంటానని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తను ముందుంటానని అన్నారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని తక్షణమే ఆ సమస్యను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కబీర్ మాజీ సర్పంచ్ సువర్ణ రామన్ గౌడు సింగిల్ విండో చైర్మన్ ఖాజా మైనద్దీన్ మరియు ఎంపీటీసీ శేషు మాజీ కో ఆప్షన్ నెంబర్ గౌస్ మరియు పెంట్లవెల్లి మాల మానాడు కాంగ్రెస్ వార్డు నెంబర్ కుమారు మరియు నాయకులు అబ్దుల్ రెహమాన్ మరియు పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ యూత్ నాయకులు భాస్కర్ గౌడ్, మంచాలకట్ట కావాలి బాలు తదితరులు పాల్గొన్నారు.

మల్లురవిని గెలిపించాలి



నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జై భీమ్ దీక్ష సమితి లో భాగంగా బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో నిర్వహించారు. పార్లమెంటరీ సమీక్షలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి ని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ని ఆదరించినట్లు పార్లమెంట్ ఎలక్షన్ లో కూడా మల్లు రవి ని భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ సత్తా ఏమిటో చూపించాలని కార్యకర్తలకు తెలియజేశారు డాక్టర్ మల్లురవి ని పార్లమెంట్ కి పంపించే బాధ్యత ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పైన ఉంది అని తెలియజేశారు ..ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మన్నెమ్మ మరియు శ్రీనివాస్ బహదూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు భగవంతు రెడ్డి ,13వ వార్డ్ కౌన్సిలర్ శ్రీను ,24 వ వార్డ్ కౌన్సిలర్ నిజాం , యూత్ ప్రెసిడెంట్ రాము పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

నవతెలంగాణ- తాదూర్

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని తాడూరు మండల కేంద్రంలో మంగళవారం తెలుగు ఉగాది సంవత్సర సందర్భంగా రైతులతో సమావేశమై రైతులు ఆరోగ్యాలతో సుఖసంతో ఉండాలని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాగర్ కర్నూల్ పార్లమెంటు బీఎంపీ పార్టీ ఇంచార్జి గడ్డం విజయ్ మాట్లాడుతూ రైతులు కొత్త సంవత్సరం సందర్భంగా తమ రాశి ఫలాలను కొందరికి అనుకూలంగా కొందరికి ప్రతికూలంగా రావడంతో ప్రతికూలంగా వచ్చే రైతులు నిరుత్సాహపడకుండా తమ భూమిలో పంట పండించడానికి ఎక్కువ శ్రద్ధ తీసుకొని అధిక దిగుబడి తీసుకురావాలని వారిని కోరారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతులను మోసం చేస్తున్నారని ఇకనైనా ఈ తెలుగు సంవత్సరం నుంచి అయినా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి పండించిన పంటకు 500 బోనస్ చెల్లించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు నిరంజన్ గడ్డంశ్రీనివాసులు గుండు వెంకటయ్య ఫకీరయ్య హుస్సేన్ బీరయ్య మాసయ్య తదితరులు ఉన్నారు.

ఓవర్ లోడ్.. ఖాళీ చేయని వైనం

- చెత్తను సేకరించే విషయంలో నిర్లక్ష్యం



నవతెలంగాణ- పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలంలోని జటప్రోలు గ్రామంలో మంగళవారం నాడు గ్రామపంచాయతీ కార్మికులు గ్రామం పారిశుద్ధ్యం కొరకు చెత్త సేకరణ లో ట్రాక్టర్ లో చెత్త సేకరించి ఓవర్ లోడ్ అయిన ఖాళీ చేయకపోవడంతో ఊరిలోని వివిధ కాలనీలో సేకరిచ్చేటటువంటి చెత్త ఓవరు లోడు అయి తర్వాత సేకరించినటువంటి కాలనీలో చెత్త జారీ రోడ్లపై మరియు ఇంటి ఆవరణలో పడడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టరు లోడ్ అయిన తర్వాత వెంటనే దాన్ని ఖాళీ చేసి గ్రామంలో మరల చెత్త సేకరించాలని గ్రామస్తులు ఎన్నిసార్లు పంచాయతీ కార్మికులకు సలహాలు ఇచ్చిన వారు నిర్లక్ష్యం చేయడంతో ఈ పరిస్థితి నెలకొంటుంది గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. జారిపడినటువంటి చెత్తను మరల సేకరించకపోవడం వలన కాలనీవాసులకు తీవ్ర ఇబ్బంది నెలకొంది ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు గ్రామ పంచాయతీ సెక్రెటరీ కోరారు.

కాంగ్రెస్ ద్వారానే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ - తిమ్మాజిపేట



కాంగ్రెస్ పార్టీ ద్వారానే తాండాలలో అభివృద్ధి సాధ్యమని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి అన్నారు. తిమ్మాజీపేట మండల పరిధిలోని హనుమాన్ తండాలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచి శ్రీ క్రోధి నామ సంవత్సరము లో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని మీ అందరి ఆశీస్సులతో కాంగ్రెస్ గెలుపు ఖాయం అన్నారు. పలువురి నాయకుల ఇంటి వద్దకు వెళ్లి కార్యకర్తలతో కలిసి మాట్లాడారు గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని బిజెపి బిఆర్ఎస్ పార్టీల నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మొద్దని ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీ పథకాలు వర్తిస్తాయన్నారు. సమస్యలపై పోరాటం చేస్తానని ఎప్పుడూ మీ మధ్య ఉంటానని పిలిస్తే పలుకుతానని ఆదరించి తనను గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు సాయి నందిని హెూటల్ యజమాని కాట్రావత్ హనుమంతు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతకుముందు డాక్టర్ మల్లురవి ఇప్పలపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అభివాదం చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయంలో కాసేపు కార్యకర్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ బహదూర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజ్ మండల శాఖ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి ప్రధాన కార్యదర్శి మాధవులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉస్మాన్ రాహుపూ లక్ష్మీనారాయణ దామోదర్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి వెంకటయ్య చెన్నారెడ్డి తిరుపతిరెడ్డి సత్యం లక్ష్మయ్య చంద్రమౌళి సహదేవ్ వరుణ్ కుమార్ హనుమంతు తదితరులు ఉన్నారు.

రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేత సుశీల రాజ్.

నవ తెలంగాణ- వెల్దండ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వెల్దండ మండలం పోచమ్మ గడ్డ తండా కు చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు వడ్త్యవత్ సుశీల రాజ్, గిరిజన ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజేష్ నాయక్ లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని ఆయన నివాసంలో బడంగ్పేట్ గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో సీఎంను కలిసిన గిరిజన నాయకులు ఆయనకు గిరిజన సంప్రదాయం మాలను ధరింపజేశారు.పూలమాల శాలలతో సన్మానించి వినతిపత్రం అందజేశారు. బడంగ్ పేట లో గిరిజన కమ్యూనిటీ హాలు, బంజారా భవన్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ గిరిజన సేవా సంఘం ఉపాధ్యక్షుడు బాజీ సింగ్ చౌహన్, ప్రధాన కార్యదర్శి రామదాసు నాయక్, సంయుక్త కార్యదర్శి రాములు నాయక్, కోశాధికారినాగేశ్వరరావు, గోవర్ధన్ నాయక్,ఇందల్ పవర్ మంగబాయి, జ్యోతిబాయి, సుజాత బాయి ఉన్నారు.

నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జి గా హబీబ్ ఉర్ రహ్మాన్.!

నవతెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్



నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ ఉర్ రహ్మాన్ ను కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా నియమిస్తూ, ఆల్ ఇండియా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ జాతీయ అధ్యక్షుడు ఇమ్రాన్ ప్రతాప్ ఘోరి ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు . రాబోవు పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ గా రెహమాన్ ను, కో అబ్జర్వర్ గా మహమ్మద్ సిరాజుద్దీన్ ను, వీరితో పాటు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సైతం అబ్జర్వర్లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జులు ఈ విధంగా ఉన్నారు. 1.వనపర్తి కు మొహమ్మద్ రహీమ్ 2.గద్వాల్ కు షేఖ్ రఫిక్ 3.అలంపూర్ కు మొహమ్మద్ మహబూబ్ 4. నాగర్ కర్నూల్ కు మొహమ్మద్ నసీరుద్దీన్ 5.అచ్చంపేట కు మొహమ్మద్ సిద్దిక్ 6.కల్వకుర్తి కు మొహమ్మద్ మక్బూల్ 7. కొల్లాపూర్ కు షేఖ్ రహ్మాన్ పాషా లను నియమించార ని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆదాయం ఫుల్.. సౌకర్యాలు నిల్

- వ్యవసాయ మార్కెట్ యార్డులో సౌకర్యాలు లేక అవస్థలు
- ఆదాయం పైన ఉన్న శ్రద్ధ... రైతులపై లేదు.
- టార్గెట్ ను మించి ఆదాయం.
- లాభాల బాటలో మార్కెట్ యార్డులు
- రైతులకు సౌకర్యాలు లేక అవస్థలు

జిల్లాలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్ ,కల్వకుర్తి , అచ్చంపేట నాలుగు నియోజకవర్గాలలో వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉన్నాయి. ఆయా వ్యవసాయ మార్కెట్ పరిధిలో రైతులు పండించిన పంటలను మార్కెట్లో కమిషన్ ఏజెంట్లకు విక్రయిస్తుంటారు. వచ్చిన ఆదాయంలో కొంత ఆదాయాన్ని రైతుల సౌకర్యాలు, వసతులకోసం ఖర్చు చేయవలసిన మార్కెట్ యార్డ్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులలో కనీస మౌలిక వసతులు, సౌకర్యాలు లేక రైతులు అవస్థలు పడుతున్నారు. ఆరు నెలలు పాటు కష్టపడి పండించిన పంటలను అమ్ముకోవడానికి మార్కెట్ కు వస్తే అవస్థలు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవ తెలంగాణ -అచ్చంపేట

కమిషన్ ఏజెంట్లు సిండికేట్‌గా మారి పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా దోపిడీ చేస్తున్నారని రైతులు బహిర్గతంగా రోడ్ ఎక్కిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి. ఫిబ్రవరి మార్చ్ నెలలో వేరుశెనగ పంటను కొనుగోలు చేయడంలో గిట్టుబాటు ధర కల్పించడంలో వ్యాపారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారు. రైతులు స్వచ్ఛందంగా అంబేద్కర్ చౌరస్తాలో పల్లి పంటను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట అమ్ముకోవడానికి వచ్చిన రైతులు 2, 3 రోజులు మార్కెట్ లోనే ఉండవలసిన పరిస్థితులు ఉన్నాయి. విశ్రాంతి గదులు లేవు సౌకర్యం అంతంత మాత్రం గానే కల్పించి చేతులు దులుపుకుంటున్నారు. అచ్చంపేట మార్కెట్ యార్డులో విశ్రాంతిభవనం మూతపడింది. రైతులు చెట్ల కింద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఏడాదిలో ఆరు నెలలకు ఒకసారి రైతులకు



మూతపడిన రైతుల విశ్రాంతి భవనం



వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి అదేవిధంగా పశువుల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. నిబంధనలు ఉన్నప్పటికీ మార్కెట్ యార్డ్ అధికారులు అమలు చేయడం లేదు. ఆదాయం పైన ఉన్న శ్రద్ధ రైతులకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాలు కూడా పూర్తిగా అధ్వానంగా పారిశుద్ధ లోపించి కనిపిస్తున్నాయి. నీటి సౌకర్యం కోసం కఠిన ట్యాంకులను కనీసం 6 నెలలకు ఒకసారి కూడా శుభ్రం చేయడం లేదు.

వ్యవసాయ మార్కెట్ యార్డులు ప్రతి ఏడాది ఎంచుకున్న టార్గెట్ ను మించి లాభాలు గడిస్తున్నాయి. జిల్లాలోని నాలుగు మార్కెట్ యార్డులు రెండేళ్లుగా ఆర్థిక టార్గెట్ ను నుంచి ఆదాయం వస్తుంది. 2023 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆదాయ వివరాలు ఈ విధంగా ఉన్నాయి.నాగర్ కర్నూల్ మార్కెట్ యార్డ్ టార్గెట్ రూ.5 కోట్ల 77 లక్షలు - వచ్చిన ఆదాయం 8 కోట్ల 40 లక్షల 24000వేలు, అచ్చంపేట మార్కెట్ యార్డ్ టార్గెట్ రూ 2 కోట్ల 82 లక్షలు- వచ్చిన ఆదాయం రూ.2 కోట్ల 89 లక్షల 49000 వేలు, కల్వకుర్తి రూ .5.కోట్ల 65 లక్షలు- వచ్చిన ఆదాయం రూ.6 కోట్ల 65 లక్షల 48000 వేలు, కొల్లాపూర్ రూ.2 కోట్ల 48 లక్షలు వచ్చిన ఆదాయం రూ.5 కోట్ల 23 లక్షల 57,000 వేలు ఆదాయం వచ్చింది. 4 మార్కెట్ యార్డులు 2023 -24 ఆర్థిక సంవత్సరంలో టార్గెట్ ఆదాయం 16 కోట్ల 72 లక్షలు కాగా వచ్చిన ఆదాయం 23 కోట్ల 18 లక్షల 74000. మొత్తం పైన మార్కెట్ యార్డులు లాభాల బాటలో నడుస్తున్నప్పటికీ రైతులకు కనీస సౌకర్యాలు వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఈ విషయంపై ఉన్నత అధికారులు స్పందించి ప్రతి మార్కెట్ యార్డులో రైతుల కోసం ప్రత్యేకంగా విశ్రాంతిభవనం ఏర్పాటు చేయాలని అందుబాటులో తాగునీరు ఉంచాలని రైతు డిమాండ్ చేస్తున్నారు.

తాగునీరు వసతి కల్పించాలి



అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుల కోసం ప్రత్యేకంగా విశ్రాంతి భవనం సౌకర్యం కల్పించాలి. పంటకు కనీస గిట్టు పడదర అమలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. రోజుల తరబడి ఎదురు చూడకుండా మార్కెట్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి. మధ్యాహ్నం భోజనం అమలు చేయాలి.

బక్కయ్య, రైతు, రాయచెడి గ్రామం.

వ్యాపారులు కమిషన్ తగ్గించుకోవాలి

మార్కెట్ యార్డులలో కమిషన్ ఏజెంట్లు తమ కమిషన్ తగ్గించుకోవాలి. ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న టార్గెట్ కు మించి ఆదాయ వనరులు వస్తున్నాయి. ఆదాయంపై చూపుతున్న శ్రద్ధ రైతుల వసతుల పైన చూపడం లేదు.

బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు

కులమతాల కతీతంగా జీవించాలి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆనంద్ జీ



నవతెలంగాణ కందనూలు

క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశం హాల్ లో కవి గాయకులు కల్వకోల్ మద్దిలేటి అధ్యక్షతన సామాజిక అంశంగా కవిసమ్మేళనం నిర్వహించారు. ఈకవి సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆనంద్ జీ మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతం చేసే కవిత్వం రావాలని ,దేశము ప్రమాదంలో ఉందని రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. దేశం అన్ని రంగాలలో అభివృద్ధిలో ఉందని ప్రచారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజాసంస్థల్ని అమ్ముకోవడం ఏ నీతికి తార్కాణమని అన్నారు.అవినీతి లేని ప్రభుత్వాలను ఎన్నుకోవాలని ఆ దిశగా కవులు కవిత్వం ఈటెలలా విసురాలని కోరారు. ఉగాది పండుగ నిర్వహించిన కవి సమ్మేళన మైనా ఇంత మంది కవులు రావడం సంతోషంగా ఉందని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన సిఎస్ ఆర్ విద్యాసంస్థల అధినేత చింతలపల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎదిగినట్లుగానే ఆహార పంట లలో దేశం ఎదుగాలని, సేంద్రియ ఎరువులతో రసా యనాలు లేని పంటలే సంపూర్ణ ఆరోగ్యమన్నారు. మన ఆహారంలో సిరి ధాన్యాలు భాగం కావాలని అన్నారు. ప్లాస్టిక్ భూతం ప్రజల్ని పట్టిపీడిస్తున్నదని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కవులు తమ కళాలను పదునుపెట్టాలని కోరారు. ఈ కవి సమ్మేళనంలో 40 మందికి పైగా కవులు ఉమ్మడి జిల్లాల నుంచి హాజరై కవిత గానం చేశారు. ఈ కార్యక్రమంలో నెలపొడుపు సంస్థ అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య గౌరవ అధ్యక్షులు కందికొండ మోహన్,గడ్డంపల్లి భూపాల్ రెడ్డి,వెన్నెల సాహిత్య అకాడమీ అద్యక్షులు ముచ్చర్ల దినకర్ గన్నోజ్ గోపాల చారి, గుడిపల్లి నిరంజన్ ఇద్రీస్, గబ్బిశేఖర్, దేవరపాక కృష్ణయ్య ,ఆర్కల రాజేష్, గుడిపల్లి రవి, వాకిటి అశోక్ బోనాసి తిరుపతయ్య హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉగాది సంబురాలు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలో తెలుగు సంవత్సరాది ఉగాదిని సంప్రదాయంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పండుగను ఘనంగా జరుపుకున్నారు. షడ్ రుచులను సమ్మేళనం అయిన ఉగాది పచ్చడిని తయారు చేసి, కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలసి సేవించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామ పంచాయతీలోని రచ్చబండలు, ఆలయాల్లో పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. మండలంలోని తిమ్మాజిపేట, అప్పాజిపల్లి, పోతిరెడ్డిపల్లి, ఆవంచ తదితర గ్రామాల్లో పంచాంగ శ్రవణానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

తాడుర్ : పంచాంగం వింటున్న గ్రామ ప్రజలు తాడూరు మండల కేంద్రంలోని శివాలయం ఆలయంలో తాడూరు గ్రామ ప్రజలకు రైతులకు శివాలయం పూజారి పంచాంగం చదివి వారి వారి రాశి ఫలాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరంలో ఏ పంటలో అధిక దిగుబడి వస్తాయో పంచాంగం ద్వారా విని తెలుసుకున్న రైతులు ఈ కార్యక మంలో గ్రామ పెద్దలు గడ్డం మాషన్నా మల్లయ్య శ్రీనివాసులు బాల్ రెడ్డి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఊరుకొండ : కోట్లాదిమంది తెలుగు ప్రజల ందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, తెలుగు నూతన సంవత్సరం అందరి జీవితాల్లో నూతన



తాదుర్‌లో..

వెలుగులు ప్రసాదించాలని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి కోరారు. మంగళవారం ఊరుకొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉగాది పర్వదినం షడ్రు చుల సమ్మేళనం అనీ సంబరాల సూర్యో దయం, పంచాంగ శ్రవణం, వసంత కోయిల గానంతో పాటు వచ్చేదే తెలుగు వారి పండగ ఉగాది అని ఆయన అన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుంభగోని వెంకటయ్య గౌడ్ తో కలిసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఊరుకొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుల సంతోష్ రెడ్డి, ఊరుకొండ టౌన్ అధ్యక్షులు ఆరిఫ్, మండల పార్ల మెంట్ ఇంచార్జి విష్ణు గౌడ్, మండల సేవాదల్ అధ్యక్షులు గణేష్, మండల మైనార్టీ నాయకులు రఫిక్, ఆకుల దయాకర్, ప్రవీణ్ రెడ్డి, మండల ప్రెస్ మిత్రులు రాజురెడ్డి, అమీర్, వరప్రసాద్, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : వెల్దండ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆ గ్రామాలలో ఉగాది పండుగ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో తెలుగు సంవత్సరాది శుభదినం పురస్కరించుకుని మామిడి తోరాలనాతో అలంకరించుకున్నారు. షడ్రుచుల ఉగాది పచ్చడను అందజేసి ఉగాది శుభాకాంక్షలను ఒకరికొకరు చెప్పుకున్నారు. కార్యక్రమంలో ఆ గ్రామాల పెద్దలు , వెల్దండ మాజి సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, వజ్రలింగం , శిపల్ రెడ్డి , యెన్నం శ్రీనివాసరెడ్డి, కురిమిద్ద యాదగిరి , రంగయ్య , లింగం పూజారులు తదితరులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ రూరల్: క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ శుభ సందర్భంగా నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక' నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశం హాల్ లో కవి, గాయకులు కల్వకోల్ మద్దిలేటి అధ్యక్షతన సామాజిక కవిసమ్మేళనం నిర్వహించారు.కార్యక్రమంలో నెలపొడుపు సంస్థ అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య, గౌరవ అధ్యక్షులు కందికొండ మోహన్,గడ్డంపల్లి భూపాల్ రెడ్డి,వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షులు ముచ్చర్ల దినకర్, గన్నోజ్ గోపాల చారి, గుడిపల్లి నిరంజన్, ఇద్రీస్, గబ్బిశేఖర్, దేవరపాక కృష్ణయ్య ,ఆర్కల రాజేష్, గుడిపల్లి రవి, వాకిటి అశోక్ బోనాసి తిరుపతయ్య హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ : ఊరుకొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది సంబరాలు అత్యంత భక్తి శ్రద్ధతో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, ప్రజలు, పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు

- పట్టపగలే మద్యం కాటన్లతో..
- ఎక్సైజ్ నియమ నిబంధనలు గాలికి
- పట్టించుకొని పాలకులు



నవతెలంగాణ - ఉప్పునుంతల

నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రంలో యం ఎస్ జి వైన్స్ నిర్వహణ కొనసాగు తున్న వైన్ షాప్ నుంచి పరిమితికి మించి నిబంధనలకు విరుద్ధంగా బల్క్ గా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. బుధవారం వైన్ షాపు మందు ట్రాలీ ఆటోలో పట్టపగలే దాదాపుగా 80 నుంచి 100 మద్యం కాటన్లతో ఉప్పునుంతల మండల కేంద్రం నుండి వేరే ప్రాంతమైన అచ్చం పేట మండలం పరిధిలోని గ్రామాలకు తరలిస్తూ రవాణా చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు వైన్స్‌లపై తనకీలు, పర్యవేక్షణ లేనట్లుగా తెలుస్తోంది. వైన్స్‌ల నుండి అమ్మకాలు జరిపే నిర్వాహకులకు, మద్యం తరలిస్తున్న వారికి ఎక్సైజ్ నియమ నిబంధనలు ఏమీ లేనట్లుగా ఉన్నట్లు ఉంది. మద్యం పెద్ద మొత్తన అక్రమంగా తరలిస్తున్న అక్రమ రవాణాపై ప్రజలకు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

నిర్ధారణ రుజువైతే వైన్స్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం..

నియమ నిబంధనల ప్రకారం వైన్స్ నిర్వాహకులు ఒక వ్యక్తికి గాను 12 మద్యం సీసాలు అమ్మవచ్చు. పరిమితికి మించి అమ్మకాలు జరిపినట్లయితే తెలుసుకొని వైన్స్‌ను పరిశీలించి బల్కుసేల్ అమ్మకాలు కొనసాగినట్లయితే నిర్ధారణ రుజువైతే వైన్స్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం.

- అబ్కారీ శాఖ తెలకపల్లి సిఐ, రమణయ్య

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామానికి చెందిన శానయ్య 48 అనే వ్యక్తి గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇంటి నుండి తన స్కూటీపై తిమ్మాజీపేట వెళుతుండగా అతను ప్రమాదవశాత్తు అదుపుతప్పి క్రింద పడిపోయాడని బలమైన గాయాలు తగలడంతో వెంటనే హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని చికిత్స పొందుతూ మంగళవారం చనిపోయారన్నారు. మృతుడికి భార్య మంగమ్మ ఇద్దరు కుమారులు ఉన్నారని వారు తెలిపారు.

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ధ్యాప నిఖిల్ రెడ్డి..



నవతెలంగాణ - ఊరుకొండ

ఊర్కొండ మండల పరిధిలోని బొమ్మరాజుపల్లి గ్రామ శివారు కొండపై వెలసిన శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతనతోనే శాంతి మార్గం..

- జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి.



నవతెలంగాణ - ఊరుకొండ

దైవచింతనతోనే ప్రజల్లో శాంతి మార్గం నెలకొంటుందని, ప్రతి ఒక్కరూ దైవమార్గంలో నడవాలని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఊరుకొండ మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలోగల బొంగగుట్ట మీద ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారిని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి దర్శించుకుని స్వామివారికి ప్రత్యక్షమైన పూజలు నిర్వహించారు. అదేవిధంగా అన్నప్రసాదాలు భక్తులకు వడ్డించారు. అందరూ తలసాని అనిల్ రెడ్డిని గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కలిమిచర్ల గోపాల్ గుప్తా, జంగారెడ్డి, సుజీవన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సంతోష్ రెడ్డి, అరిఫ్, రఫీ, గణేష్, బంగారు, దయాకర్, హరీష్, అంజనేయులు, శ్రీకాంత్, రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ నటక ప్రదర్శనకు ఆర్థిక సహాయం..

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండలం పోతే పల్లి గ్రామంలో ప్రదర్శిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నాటకానికి గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తగుల కొండల్ యాదవ్ కళాకారులకు మంగళవారం రూ . 10 వేల ప్రోత్సాహకం అంద జేశారు. ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ.. అంతరించిపోతున్న కళలను కళాకారులను కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమ ంలో తాంద్ర సైదయ్య , మంగళపల్లి వెంకటయ్య వగ్గు మార్కండేయ , తాంద్ర కృష్ణయ్య , పెరపాకు గోపాల్ , బుషరాజు వరుణ్ కుమార్ పాల్గొన్నారు.



శాంతియుతంగా ఎన్నికల కోసమే పోలీస్ కవాతు: ఎస్ఐ

నవతెలంగాణ - మరికల్



ప్రజలకు భద్రత పై భరోసా కల్పించడానికి పోలీస్ కవాతు నిర్వహించామని ఎస్ఐ మురళి తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నిక లలోఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగ కుండా శాంతియుత వాతా వరణంలో ఎన్నికలు నిర్వహిం చడానికి ప్రజలకు భద్రతపై భరోసా కల్పించడానికి పోలీస్ కవాతు నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ మురళి తెలిపారు.మరికల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన మద్వార్, పల్లిగడ్డ గ్రామాలల్లో ఎస్సై ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో పోలీసులు,కంద్ర సాయుధ పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ - గట్టు

గట్టు మండల కేంద్రంలోని ఉన్న ప్రభుత్వ అస్పత్రి లో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద అన్నారు. ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా మంగళవారం గట్టు ప్రభుత్వ అస్పత్రిని ఐద్వా బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో జనాభా పెరిగిందన్నారు. కొత్త గా ఎర్పాడినటువంటి కేటి దొడ్డి మండలంలో హాస్పిటల్ లేనందువల్ల పలు గ్రామాలు నుంచి గట్టు హస్పటల్ కి గర్భవతులు చాలా ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. రోజుకు ఓపి 100 నుండి 120 కి దాటుతుంది. నెలకు 50 వరకు డెలివరీ అవుతున్నాయన్నారు. వారంలో మూడు రోజులు 60 మంది పైగా గర్భవతులు వస్తున్నారు.హాస్పిటల్ లో వున్న ఖాళీలను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు గోవిందమ్మ , జయమ్మ , నర్సమ్మ తదితరులు ఉన్నారు.

వ్యాపార రంగాలలో యువతరం అభివృద్ధి చెందాలి

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్



నవతెలంగాణ - ధరూర్

నేటి యువత వివిధ వ్యాపార రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ నాయకులు మధు సుధన్అన్నారు. ఉప్పేరు సుభాన్ శ్రీ రాధాకృష్ణ అన్నారు. శ్రీ రాధాకృష్ణ ట్రాన్స్పోర్ట్ డైలీ పార్సెల్ సర్వీస్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత వివిధ వ్యాపార రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు కోరారు. యువత చెడు అలవాట్లకు వ్యసనాలకు దూరంగా ఉండి కష్టపడి పైకి వచ్చి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు విద్యార్థి సంఘం నుంచి అంచలంచలుగా ఎదుగుతూ మంగళవారం నాడు ఉప్పేరు సుభాన్ శ్రీ రాధాకృష్ణ ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని కొనియాడారు యువకులు ఏదో ఒక వ్యాపారంలో దూసుకు వెళ్లాలని యువత తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదని యువకులు నేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజనేయులు,బహుజన రాజ్యసమితి జిల్లా అధ్యక్షులు వాల్మీకి, కృష్ణ,కురుమన్న,శివ బి ఆర్ ఎస్యువ నాయకులు గంజిపేట రాజు పిడిఎస్యు, రాష్ట్ర కార్యదర్శి హలింపాష,శివ,నరేష్, మహబూబ్, పరుశరాముడు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, సూరి,నవీన్, తదితరులు పాల్గొన్నారు

అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మల్దకల్ :మల్దకల్ మండల పరిధిలోని తాటికుట గ్రామ శివారులో పట్టుకున్నట్లు తెలిపారు వివరాల్లోకెళ్తే 09.04.2024 తెల్లవారుజామున 3 గంటల సమయంలో, గొర్ల ఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన పాలెం ఈరన్న పాలెం కుంటెన్న అను వ్యక్తి తన ట్రాక్టర్ తో అక్రమంగా, గొర్ల ఖాన్ దొడ్డి వాగు నుండి ఇసుకను తాటికుంట గ్రామానికి తరలిస్తుండగా, నైట్ బీటు విధులు నిర్వహిస్తున్న, మల్దకల్ పోలీస్ సిబ్బంది అట్టి ట్రాక్టర్ ను పట్టుకొని ఇసుక తరలించుటకు ఏవైనా అనుమతి పత్రాలు ఉన్నాయని ట్రాక్టర్ డ్రైవర్ను అడగగా, ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున, పిఎస్ తీసుకొని వచ్చి ఫిర్యాదు ఇవ్వగా, మల్దకల్ ఎస్సై సురేష్ సార్ గారు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జింక పిల్ల అప్పగింత

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో కొల్లంపల్లి కి చెందిన తుప్పలప్ప అనే వ్యక్తి మేకల మందలో జింక పిల్ల కలిసి వచ్చిందని టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ రామ్ కుమార్ తెలుపగా అతను నారాయణపేట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సంతోష్ కుమార్ కు సమాచారం అందించగా హెడ్ కానిస్టేబుల్ కథలప్ప జింక పిల్లను ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కు అప్పగించారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శ

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని ఉప్పేరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయ రఘు మాతృమూర్తి మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గద్వాల జిల్లా నాయకులు తిరుపతయ్య మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించారు....

పండ్ల తోట, డ్రిప్ పైపుల దగ్ధం

మల్దకల్ :మండల కేంద్రానికి చెందిన ఈడిగ ఓబులేష్ అనే రైతు సంబంధించిన బత్తాయి తోటను గుర్తుతెలియని వ్యక్తులు బత్తాయి చెట్లు ను డ్రిప్పు పైపుల ను కాల్చినట్లు బత్తాయి తోట యజమాని ఓబులేష్ గౌడ్ తెలిపారు కాలిపోయి తీవ్ర నష్టం జరిగిందని రైతు ఓబులేష్ తెలిపారు. మంగళవారం ఉదయం తాను తోటకి వెళ్లడంతో అప్పటికే గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతోటలో ఉన్న 250 చెట్లు కాలిపోయాయని డ్రిప్పు పైపులు ఇతర సామాగ్రి పూర్తిగా కాలిపోయి దాదాపు రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు.



ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు ఉగాది శుభాకాంక్షలు

నవ తెలంగాణ - ఊట్కూర్



ఉగాది పర్వదినం సందర్భంగా మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని ఊట్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోక్కు లింగం ఓబులాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు అలాగే ఊట్కూర్ మండలంలో ఉగాది పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు

చేనేత సొసైటీ భవనం మూత

- తుప్పు పట్టిన మగ్గాలు..
- పని చేసే నేత కార్మికులు ఇబ్బందులు
- పట్టించుకోని పాలకులు



నవ తెలంగాణ - ఊట్కూర్

చేనేత కార్మికుల చేనేత సొసైటీ భవనం ఏండ్ల తరబడి మూతపడింది వీటిని పునః ప్రారంభం చేయాలన్న ఆలోచన ఎవరు చేయకపోవడంతో భవనం మూతపడి దర్శనమిస్తుంది ఇదంతా ఎక్కడో కాదు మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలో దాదా పు 80 కుటుంబాలు నేత పనిచేసి జీవనం కొనసాగించేవారు చేనేత సొసైటీ భవనంలో దాదాపు 50 మంది దాకా నేత పనిచేసే తమ కుటుంబాలకు నెట్టుకుని వచ్చే పరిస్థితులు ఒకప్పుడు ఉండేవి ప్రస్తుతం దాదాపు 10 సంవత్సరాల క్రితం మూతపడింది మధ్యలో దాదాపు 3 సంవత్సరాల క్రితం చేనేత సొసైటీని పునః ప్రారంభం చేసి కొన్ని నెలలు నేత కార్మికుల ద్వారా పనులు చేయించారు మళ్లీ మొదటికి వచ్చి భవనం మూతపడి దాదాపు రెండు సంవత్సరాల అవుతుందని తెలుస్తుంది చేనేత సొసైటీ భవనం మూతపడడంతో అందులో పని చేసే నేత కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు కొంతమంది నేతపని విడిచిపెట్టి వేరే పని చేసి జీవనం కొనసాగిస్తున్నారు మరో కొంతమంది నేత కార్మికులు సౌకారి దగ్గర ముడి సరుకులు తీసుకుని వచ్చి నేత పనిచేసే కుటుంబాలను నెట్టుకోవస్తున్నారు మరి కొంతమంది సొంతంగా మగ్గాలు వేసుకొని నేతపని చేస్తున్నారు

తుప్పు పట్టిన మగ్గాలు..

చేనేత సొసైటీ భవనం మూతపడడంతో భవనంలో ఉన్న కొన్ని మగ్గాలు నేత సమగ్ర తుప్పు పట్టి పోయాయి దీంతో



వేలాది రూపాయలు వృధా అయిపోయాయని గ్రామస్తులు నేత కార్మికులు వాపోతున్నారు. భవనం పేరు బోడు కనుమరుగైపోయింది ఇలాగే భవనానికి పలానా ఫలానా చూడకపోతే శిథిలవస్థకు చేరుకునే అవకాశం లేకపోలేదు మూతబడిన చేనేత సొసైటీని పునః ప్రారంభం చేసి నేత కార్మికులకు పని కల్పించి ఉపాధి కల్పించే వారు అవుతారని సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు గ్రామస్తులు నేత కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు

మతోన్మాద ప్రభుత్వాన్ని పడగొట్టాలి

- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజు



నవతెలంగాణ - ఉండవల్లి

కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న మతోన్మాద పార్టీలను పడగొట్టాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిట సభ్యులు రాజు అన్నారు. మంగళవారం మానవపాడు లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సీపీఐ(ఎం), సిపిఐ ఎమ్మెల్యే న్యూస్ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు ఈనెల 13న జరుగుతుందని ఈ సదస్సు జయప్రదం చేయాలని వారు కోరారు. వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ఈనెల 11న మహాత్మ జ్యోతి రావు పూలే 14న అంబేద్కర్ జయంతులను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. మహనీయులు అందించిన స్ఫూర్తితో పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాదం ఓడించి లౌకిక వాదులను గెలిపించాలని వారు పిలుప నిచ్చారు. దేశంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ దళితుల మైనార్టీల గిరిజను ఆటడుగు కులాల వారిని సమస్యల పరిష్కరించడం లేదని ఆదానే అంబానీ లాంటి ధనవంతులకు దేశం సంపద దోశ పెడుతు న్నారనివారి విమర్శించారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మళ్లీ కొత్త హామీలు ఇచ్చి ప్రజలు మోసం చేయాలని చూస్తుందని వారి విమ ర్శించారు. దేశంలో ప్రజలకు సరైన పౌష్టికాహారం లేక కోట్ల మంది నిరుపేదలు ఒక పూట తిండి తింటున్నారని తిన డానికి తిండి ఉండడానికి ఇల్లు కట్టుకోవడానికి బట్ట బతక డానికి ఉపాధి అవకాశాలు లేక ప్రజలు అల్లాడుతున్నారని వారన్నారు దేశంలో నిరుద్యోగం పెరిగిందని ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని ఆహార సంక్షోభం వస్తుందని వారి పేర్కొన్నారు. కుల మతం ప్రాంతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందాలని దేశంలో అధికారంలో ఉన్న పాలక పార్టీ ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగానే ఈడి ఐటి సంస్థలను ప్రతిపక్ష పార్టీల నాయకుల మీదకు పంపి బెదిరించి లొంగదీసుకోవడం జరుగుతుందని గట్టిగా నిలబడి వ్యతిరేకించిన వారిని అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని విమర్శించారు. లౌకికవాదం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం వర్ధిల్లాలి అంటే మనువాద బీజేపీ పార్టీని పార్లమెంట్ ఎన్నికలు ఇంటికి పంపాలని కోరారు. ప్రస్తుతం దేశంలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగే వాతావరణం కల్పించాలని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజీ వాళ్ళ లాంటి నాయకుల పై పెట్టినా అక్రమ కేసులపై అమెరికా జర్మనీ లాంటి దేశాలు వ్యతిరేకిస్తున్నాయని వారన్నారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రాజు ఎండి మాలిక్ భాష ,అచ్చన్న, రహీం ,తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



మల్దకల్: మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో రాత్రి అందజ 11 గంటలకు ఎస్ఐ తన సింబంది తో మల్ద కల్ లో బస్ స్టాండ్ దగ్గర వెహికల్ చెకింగ్ చేస్తుండగా , ఒక బొలెరో వెహికల్ 08-3984 గల వెహికల్ ను తనిఖీ చేశారు. అందులో రేషన్ బియ్యం ఉన్నవి, అట్టి బొలెరో వెహికల్ డ్రైవర్ కమ్ ఓనర్ అయినా ఎరుకలు వెంకటేశ్వర్లు ధరూర్ గ్రామానికి చెందిన వ్యక్తి. మల్దకల్ కు వచ్చి, మల్దకల్ గ్రామానికి చెందిన ఎరుకలి రంగస్వామి హనుమన్త్ ఇంటిలో గ్రామంలో రేషన్ బియ్యం సేకరించి, ఏరుకలి వెంకటేశ్వర్లు , ఎరుకాలి రంగస్వామి ఇద్దరు కలిసి అధిక ధర కు అమ్ముకొవడానికి రాయచూర్ కి వెళు తుండగా మార్గ మధ్యలో బస్ స్టాండ్ దగ్గర పట్టుకున్నారు. 15 క్వింటాల్ రేషన్ బియ్యంను వెహికల్ ను సీజ్ చేసి,అక్రమంగా రేషన్ బియ్యం ను తలిస్తున్న పై ఇద్దరి వ్యక్తుల పైన మల్దకల్ ఎస్ఐ సురేష్ , కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

36.05 లీటర్ల లిక్కర్ పట్టివేత

నవతెలంగాణ - నారాయణపేట టౌన్



పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బొమ్మన్ పాడు గ్రామానికి చెందిన బి.మహేష్ సింగ్ అనే వ్యక్తి నారాయణపేట నుండి బైక్ పై అక్రమంగా ఆదివారం లిక్కర్ తరలిస్తుంటే అప్పక్ పల్లి చౌరస్తా దగ్గర టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. పేట రూరల్ ఎస్సై కృష్ణదేవ్ విచారించి అతని వద్ద 36.05 లీటర్ల లిక్కర్, వాటి విలువ 15,862 రూపాయలు ఉంటుందని ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యం తీసుకెళుతున్నందున బి.మహేష్ సింగ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని రూరల్ ఎస్సై కృష్ణదేవ్ తెలిపారు.

427 గ్రాముల వెండి,వస్తువులు పట్టివేత: ఎస్ఐ

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎక్లాస్ పూర్ చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా కర్ణాటక రాష్ట్రం యద్గిరి జిల్లా దంతాపూర్ గ్రామానికి చెందిన బి.విరేష్ తండ్రి హనుమంతు అనే వ్యక్తి వద్ద 427 గ్రాముల వెండి వాటి విలువ దాదాపు 31,000 రూపాయల విలువ గల వెండి వస్తువులు తీసుకెళ్తుండగా అతని వద్ద ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న సమయంలో చెక్ పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకొని గ్రీవియస్ కమిటీకి పంపించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవ్వరు నగదు మద్యం విలువైన వస్తువులు రవాణా చేయరాదని ఒకవేళ వాటిని తీసుకువెళ్లే సమయంలో తగు పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల వాటిని సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.



ఊరురా 'ఉగాది' సంబరాలు



మక్తల్ :మక్తల్ పట్టణ ంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరి ంచుకొని గణపతి, నగేశ్వర స్వామి,వాసవి మాత, జనార్ధన స్వామికి, ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు,మక్తల్ పట్టణ మరియు పరిసర గ్రామా ల ప్రజలకు క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ.. కమిటీ సభ్యులు మాట్లాడుతూ...షడ్రుచుల సమ్మేళనంతో నిర్వహించే పండుగ ఉగాది, "ఉగ" అంటే నక్షత్ర గమనం అని,"ఆది" అంటే ఆరంభం అని ఇదే "ఉగాది"కి అర్థమన్నారు. వేప పూత,చింతపండు,కొత్తబెల్లం,మామిడికాయ,కారం,ఉప్పులన ం మిలితం చేసి తయారు చేసే ఉగాది పచ్చడి స్వీకరించే అదృష్టం భారతీయలకే సొంతం అన్నారు.ఉగాది పచ్చడి శరీరాన్ని వజ్ర సమానం చేస్తుందని వైద్య శాస్త్రంచెబుతుంద న్నారు.వసంతాగమనంతో ప్రకృతి ముస్తాబై ఆకుపచ్చని పొదరిల్లు పూల పూతతో పులకరిస్తాయని,ఆమని రాకతో ప్రకృతి వెల్లువిరుస్తుందన్నారు.నూతన సంవత్సరం తొలి రోజున జరుపుకునే తొలి పండగ శ్రీ క్రోధి నామ సంవత్సరం ప్రజలకు కొత్త శోభను అందించాలని,సంతోషంగా ఉండా లని కోరారు, సాయంత్రం ఉగాది పంచాంగ శ్రవణము, పచ్చడి కార్యక్రమం, పల్లకి సేవ, కల్వాల్ ప్రసన్న కిషోర్ దంపతులచే రథోత్సవం నిర్వహించారు, ఇట్టి కార్యక్రమంలో వాసవి దేవాలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, కమిటీ అధ్యక్షులు కట్టా సురేష్, భాస్కర్, పొర్ల వెంకటేష్,మనసాని వెంకటేష్, కట్టా శ్రీనివాస్, వాసవి క్లబ్ పాలుట్ల బాలరాజ్, కల్వల కిషోర్,శ్రీనివాస్,నారాయణపేట జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పాలుట్ల సుష్మ, కార్యదర్శి కల్వాల ప్రసన్న, కోశాధికారి జ్యోతి, త్రివేణి, పద్మజ, లావణ్య, సుమ, హేమ,కల్పన, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ :ఉగాది పర్వ దినాన సందర్భంగా మండల కేంద్రమైన ఉట్కూర్ లోని గోశాల ఆంజనేయ స్వామి దేవాలయం లో ఆలయ పూజారి హరి సర్వోత్తమ చారి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం,పచ్చడి వితరణ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ యం.బాల్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి, నరసింహ రెడ్డి,మోహన్ రెడ్డి,లక్ష్మారెడ్డి,ప్రతాప్ రెడ్డి,వెంకట్ రెడ్డి,అశోక్ బాబు,రఘు, రామ్ రెడ్డి,నరేష్,తరుణ్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్ :మరికల్ మండలం కేంద్రంలో మంగళవారం ఉగాది పండగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం పట్టణంలో ఉన్న ప్రజలు మామిడి తోరణాలతో అలంకరించి, తమ కుల దేవతలు, దేవుళ్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీపి వంటకాలతో ఆరగించారు. యువక మండల ఆధ్వర్యంలో సాయంత్రం దసరా కట్ట వద్ద కాషాయ జెండా ఎగరవేశారు. అనంతరం హనుమాన్ వాడలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర పంచాంగ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేద పండితులు శ్రీనివాస్ శర్మ, సుందరయ్య శర్మ ప్రభు శర్మ వెంకటేష్ శర్మ, వసంత్ శర్మ, పండితులతో పంచాంగాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజలకు పచ్చడి కార్యక్రమాన్ని ఉచితంగా అందజేశారు. మరికల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ఘనముగా ఉగాది ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యువక మండలి అధ్యక్షులు పి.రవి కిరణ్, గ్రామ మాజీ సర్పంచి కే గోవర్ధన్, రాజమూరు కొండారెడ్డి, బోయ చంద్రప్ప, జె మల్లయ్య, కాటే కొండ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి , రామకృష్ణారెడ్డి,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



క్రిష్ణా : కరియప్ప తాత జాతర మహెూత్సవం వైభవంగా జరిగింది, మండల పరిధిలోని మూడుమాల గ్రామంలో మంగళవారం ఉగాది పర్వదినం నందు రథోత్సవం వైభవంగా జరిగింది, ఈ సందర్భంగా గ్రామస్తులు ఉదయం నుంచి గంగా స్నానం నిర్వహించి పల్లకి సేవలను నిర్వహించి అందరూ జ్యోతిలతో దేవాలయానికి వెళ్ళి తమ మొక్కులను తీర్చుకున్నారు, సాయంత్రం గ్రామస్తులందరూ రథోత్సవంలో పాల్గొన్నారు, మరియు లింగప్ప తాతకు తులభార కార్యక్రమాన్ని నిర్వహించారు, రథోత్సవ కార్యక్రమం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి వచ్చిన భక్తులకు అన్నదాసోహం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద తమ్మప్పా, వాకిటి భీమశేంకర్, చిన్న తమ్మాప్ప, తంగిడి నరసింహ, కెద్రు నింగప్పా, మ్యకలు నరసింహ, మ్యకల్ గోపాల్, కటిక్యల్ మారెప్ప, గడుగు వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అలంపూరు :అల్లంపూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉగాది పండుగ సంబరాలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని బుక్కాపురం గ్రామంలో మంగళవారం వాలీబాల్, తాడు లాగుట(టగ్ ఆఫ్ వార్) క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తాడు లాగుడు ఆటలో మొదటి బహుమతి పదివేల రూపాయలను దాతలు వై వెంకటేష్ ఏడిఈ, కే. ప్రవీణ్ కుమార్ కానిస్టేబుల్, శివ నారాయణ ప్రసన్న మెస్సు 10 వేల రూపాయలు, రెండవ బహుమతిని చిన్న మద్దిలేటి 5వేల రూపాయలను విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు మధు పిఈటి, బి ఆంజనేయులు, సుబ్బరాయుడు, కురుమూర్తి కానిస్టేబుల్ మద్దిలేటి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



